# నవభూమి

## తెలంగాణ అనుబంధం

20 అక్టోబర్,2024 ఆదివారం పేజీలు:7

www.epaper.navabhoomi.in







# కేసీఆర్ కుటుంబానిది దోపిడీ చరిత్ర

- నాలాలు, చెరువులను కబ్జాచేసిన వారే హైడ్రాను చూసి భయపడుతున్నారు
- తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూస్తున్నారు
- హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది యత్నం
- అజీజ్‌నగర్‌లో హరీశ్‌రావుకు ఫాంహౌస్ లేదా?
- గీతారెడ్డికి సద్భావన అవార్డు అందజేసిన సీఎం రేవంత్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** నాలాలు, చెరువులను ఆక్రమించుకున్న వారే హైడ్రాను చూసి భయపడుతున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చార్మినార్ వద్ద నిర్వహించిన రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

"హైడ్రాను చూపి రియల్ ఎస్టేట్‌ను దెబ్బతీయాలని కొంతమంది చూస్తున్నారు. అజీజ్‌నగర్‌లో హరీశ్‌రావుకు ఫాంహౌస్ లేదా? గతంలో కాంగ్రెస్ వల్లనే హరీశ్‌రావుకు మంత్రి పదవి వచ్చింది. కేసీఆర్ కుటుంబానికి దోపిడీ చరిత్ర ఉంది. తెలంగాణ ఆర్థిక మూలాలు దెబ్బతీయాలని చూస్తున్నారు " అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి గీతారెడ్డికి సద్భావనా అవార్డును సీఎం ప్రదానం చేశారు. గీతారెడ్డికి ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

"దేశ సమగ్రత కోసం 34 ఏళ్ల క్రితం రాజీవ్ గాంధీ సద్భావన యాత్ర చేపట్టారు. ఏటా వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలందించిన గీతారెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయం. రాజకీయాల్లో పదవుల కోసం పాకులాడే వారిని చూశాం. కానీ 2023 ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన గొప్ప వ్యక్తి గీతారెడ్డి. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే కాంగ్రెస్ హయాంలో దేశంలో పేదలకు మేలు జరిగింది. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రధాని పదవులను త్యాగం చేసిన ఘనత సోనియా, రాహుల్‌ది.



**హైడ్రా ఆగదు.. అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు**

రియల్ ఎస్టేట్ సంస్థలు భయపడొద్దు... వారికి నేను హామీ ఇస్తున్నా. మా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. హైడ్రా ఆగదు.. అక్రమార్కులకు కంటి మీద కునుకు ఉండదు. హైడ్రా అనగానే హరీశ్‌రావు, కేటీఆర్ బయటకు వస్తున్నారు. పేదలకు మేలు జరిగితే చూసి ఓర్వలేకపోతున్నారు. మూసీలో మగ్గిపోతున్న వారికి ఇళ్లు ఇచ్చి, వ్యాపారాలు చేసుకునేందుకు మహిళలకు ఆర్థిక సాయం అందించాం. మేం వారిని గుండెల్లో పెట్టుకుంటుంటే భారాస నేతలు గుండెలు బాదుకుంటున్నారు. హరీశ్‌రావు, కేటీఆర్ ఫామ్ హౌస్‌ల విషయంపై అఖిలపక్షాన్ని పిలుద్దాం. నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు నిగ్గు తేల్చుదాం. ఆ తరువాత మూసీ దగ్గరకా.. ఇంకెక్కడికైనా వెళదాం." అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రముఖ ఆలయాల అభివృద్ధి

5



# పబ్‌లో అశ్లీల నృత్యాలు

- బంజారాహిల్స్‌లోనిపబ్‌పై పోలీసుల దాడులు
- 42 మంది మహిళలతో 140 మంది అరెస్టు
- అశ్లీల నృత్యాలతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు
- మగ కస్టమర్లను ప్రలోభపెట్టి లాభాలు ఆర్జించే యత్నం
- వివిధ రాష్ట్రాల నుంచి మహిళలను రప్పించిన నిర్వాహకులు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** బంజారాహిల్స్‌లోని టాస్ పబ్‌పై శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారుజామున వరకు నిర్వహించిన దాడుల్లో 142 మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా వారిలో 17 మందిపై కేసులు నమోదు చేశారు.

ఏసీపీ వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర కథనం ప్రకారం.. రోడ్ నం.3లోని టాస్(టేల్స్ ఓవర్ స్పిరిట్స్) పబ్‌పై పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. పబ్‌లో విపరీతమైన శబ్దాలతో యువతులు, మహిళలు అశ్లీల నృత్యాలు చేస్తుండటాన్ని గుర్తించారు. కొందరు యువతులు మద్యం సేవిస్తూ అక్కడున్న పురుషులతో దగ్గరగా ఉండటాన్ని గుర్తించారు. వంద మంది మగవారితోపాటు 42 మంది మహిళలను అదుపులోకి తీసుకొన్నారు. వీరందరిని బంజారాహిల్స్ ఠాణాకు తరలించి.. 125 మందికి నోటీసులు అందించారు. పబ్ మేనేజర్ అలీమ్, బార్ టెండర్ రామకృష్ణ, డీజే ఆసిఫ్, బౌన్సర్లు ఆరిఫ్, అబ్దుల్ సమి, సయ్యద్ షహీద్, యూసుఫ్ ఖాషీ ఖాన్‌లతోపాటు గతంలో ఊర్వశి బార్‌లో, ఆఫ్టర్ 9 పబ్‌లో పట్టుబడ్డ పది మంది మహిళలపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామన్నారు. పబ్ యజమానులైన ఉప్పల్‌కు చెందిన బింగి బలరాం గౌడ్, జగద్గిరిగుట్టకు చెందిన బింగి శ్రీనివాస్‌గౌడ్‌లు పరారీలో ఉన్నారని, వారి కోసం రెండు బృందాలను ఏర్పాటుచేసినట్లు ఏసీపీ తెలిపారు. అమ్మాయిలు, మహిళలకు పబ్ యజమానులు ఉచిత ప్రవేశం కల్పించడమే కాకుండా బిల్ ఎక్కువయ్యేలా వచ్చిన కస్టమర్లతో మాటలు కలుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆయా మహిళలు, యువతులకు వచ్చిన బిల్లులో కమీషన్ సైతం ఇస్తున్నట్లు తేల్చారు. కస్టమర్లతో దగ్గరైన మహిళలు పక్కన కూర్చొంటే, మీద చేయి వేస్తే, కలిసి డ్యాన్స్ చేస్తే.. ఇలా అన్నింటికి ధర నిర్ణయించినట్లు తమ విచారణలో గుర్తించారు. పబ్‌ను సీజ్ చేసేందుకు ఎక్సైజ్ శాఖకు లేఖ రాసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పబ్‌కు వచ్చే వారితో కలిసి నృత్యం చేసి ఆర్థిక అవసరాలు తీర్చుకోవడానికి ఇలా వచ్చి వెళుతున్నట్లు నాలుగు నెలల కుమార్తె ఉన్న ఒక మహిళ పోలీసుల ముందు వాపోయింది.

మగ కస్టమర్లను ప్రలోభపెట్టి లాభాలు ఆర్జించేందుకు.. వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళలను పబ్ నిర్వాహకులు రప్పించినట్లు పోలీసులు తెలిపారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ప్రజా ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి





**పాలకుర్తి-నవభూమి:** మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ప్రజా ప్రభుత్వ ధ్యేయం -ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి బినేడు రాయపర్తి మండలం, మైలారం గ్రామంలోని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో, మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా మత్స్యశాఖ అధికారులతో కలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన లిస్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి గారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి తెలిపారు,అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రేడ్డి కృషి చేస్తున్నారాని తెలిపారు,నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు.ఎమ్మెల్యే గారి వెంట ఈ కార్యక్రమంలో బిబ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఏల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మత్స్యశాఖ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ విద్యార్థులకు బంగారు, రజత పథకాలు

**చోప్పదండి,అక్టోబర్19(నవభూమి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులుఎన్.దినేష్, జే.రోషన్ విలువిద్య పోటీల్లో బంగారు, రజత పతకాలు సాధించారు. జిల్లాస్థాయిలో %బ%-19 ఎస్ జి ఎఫ్ ఐ పోటీలు కరీంనగర్ మానేరు డ్యామ్ వద్ద నిర్వహించారు. హైదరాబాదులో త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి విలు విద్య పోటీల్లో వీరు పాల్గొంటారని సైనిక్ స్కూల్ డైరెక్టర్ కెసి రావు తెలిపారు.



# టోల్ గేట్ రుసుము వసూలు నిలిపివేయాలి

◆ జిల్లా కలెక్టర్‌కు మండల బిఆర్ఎస్ నేతల వినతి





**కాటారం,అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల సరిహద్దు ప్రాంతమైన మేడిపల్లి వద్ద జాతీయ హైవే అథారిటీ ఏర్పాటు చేసిన టోల్ గేట్ వద్ద రుసుము వసూల్లను నిలిపివేయాలని భారత రాష్ట్ర సమితి కాటారం మండల ఇంచార్జి జోడు శ్రీనివాస్,రామిల్ల కిరణ్,జక్కు శ్రావన్ లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు శనివారం రోజున వినతి పత్రం అందజేశారు. శనివారం నాడు గుట్టు చప్పుడు కాకుండా దొంగ చాటున నేషనల్ హైవే అథారిటీ అధికారులు, కాంట్రాక్టర్లు టోల్ గేట్ ను ఎవరికి తెలియకుండానే ప్రారంభించారని పేర్కొన్నారు.ఈ విషయమై అధికారులను,సంబంధిత కాంట్రాక్టు సిబ్బందిని ప్రశ్నించగా వారి నుండి సరైన సమాధానం రాలేదన్నారు.భూపాలపల్లి జిల్లా కాటారం, మహాదేవపూర్ మండలాల నుంచి నిత్యం వందలాది ఇసుక లారీలు హైదరాబాద్ కు తరలి వెళ్తున్న నేపథ్యంలో రోడ్డు గుంతలు గుంతలుగా ఏర్పడి గాడీలు పడ్డాయని వారు వెల్లడించారు. దాంతో అనేక సందర్భాల్లో ప్రమాదాలు జరిగి ఎందరో మృత్యువాత పడ్డ సంఘటనలు ఉన్నాయనీ పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో టోల్ గేట్ రుసుము వసూలు చేయడం సమంజసం కాదని వారు అన్నారు.జాతీయ హైవే అథారిటీ అధికారులు,కాంట్రాక్టర్లు తక్షణమే రోడ్డును బాగు చేయించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రోడ్డును బాగు చేసిన తర్వాతనే టోల్గేట్ రుసుము వసూలు చేయాలని కలెక్టర్ కు అంద జేసిన వినతి పత్రంలో వారు కోరారు.ఇదిలా ఉండగా టోల్ గేట్ ప్రారంభించిన విషయం తెలుసుకున్న సమీప గ్రామ ప్రజలు,భూ నిర్వాసితులు పెద్ద ఎత్తున టోల్ గేట్ వద్ద నిరసన తెలియజేశారు.ఆందోళన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు సరైన న్యాయం చేకూర్చలేదని వారు ఆందోళనకు దిగారు.వరంగల్ ఏరియా డీఈ కుమారస్వామిని టోల్ గేట్ ప్రారంభం సమాచారం విషయమై స్థానిక విలేకరులు అడగగా తమకు ఏమి సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.జాతీయ రహదారి పై ఇసుక లారీల అధిక లోడుతో గుంతల విషయం పై ఎన్నిసార్లు పేపర్ వార్తలు వచ్చిన,అధికారులకు విన్నవించినా కూడా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం రోజున హైదరాబాద్ ప్రజావాణి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాటారం బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం ఇచ్చి 24 గంటలు గడవక ముందే టోల్ గేట్ ప్రారంభించడం తో ఆంతర్యమేమిటి అని ప్రశ్నించారు.ఏది ఏమైనా రహదారి పనులు పూర్తి అయినా తర్వాతనే టోల్ గేట్ రుసుం వసూలు చేయాలని డిమాండ్ చేశారు.

## మెదక్ జిల్లా కోర్టు ప్రాంగణంలో పిహెచ్‌సిని ప్రారంభించిన

# హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి

◆ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

◆ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన

◆ హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి







**మెదక్ ప్రతినిధి నవభూమి** మెదక్ జిల్లాలో న్యాయస్థానాల పనితీరు హర్షించదగ్గ విషయం అని హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి అభినందించారు. శనివారం హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోనికోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పిహెచ్ సి ని ప్రారంభించారు. అనంతరం స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకుని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల పనితీరుకు ఆదర్శంగా నిలిచారు. తర్వాత కోర్టు పరిసరాలు పరిశీలించి పరిశుభ్రతకు ప్రశాంత నిలయాలుగా దర్శనమివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన. సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు కొన్ని సమస్యలు హైకోర్టు జడ్జి విజయసేనారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. కోర్టు బిల్డింగ్ శాంక్షన్ చేయడం గురించి, అలాగే లైబ్రరీ ఏర్పాటు, న్యాయవాదులకు క్వార్టర్స్ నిర్మాణం , కోర్టులో జడ్జీలు నియమించుట, ఐదు బ్లాక్ ల బిల్డింగ్ శాంక్షన్ , జడ్జి సంబంధించిన వివరాలను వినతిపత్రం రూపంలో అందించడం జరిగింది. తదుపరి చర్యలపై దృష్టి సారిస్తారని హైకోర్టు జడ్జి తెలిపారు. అనంతరంమెదక్ చర్చిని పరిశీలించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి వెంట మెదక్ జిల్లా జడ్జి లక్ష్మి శారద, సీనియర్ సివిల్ జడ్జి జితేందర్,మెదక్ జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, నర్సాపూర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అనిత, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ గౌడ్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్రీపతిరావు, న్యాయవాదులు ప్రతాపరెడ్డి, జనార్దన్ రెడ్డి బాలయ్య , శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, చిరంజీవి. రవి గౌడ్ జిల్లా పాలన యంత్రాంగం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పోలీస్ రెవిన్యూ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా: మహిళ మృతి









**కౌడిపల్లి నవభూమి:–** ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి శివారులో శనివారం రోజున మధ్యాహ్నం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బడిగంటి సాయమ్మ54 ఇంటి పనుల నిమిత్తం డస్ట్ కోసం కౌడిపల్లి కి వచ్చి ట్రాక్టర్లో డస్ట్ నింపుకొని వెంకటాపూర్ వెళుతుండగా కౌడిపల్లి శివారులోని మల్లు కుంట ప్రాంతం కుకుట్లపల్లి రోడ్డు పైన ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది ఈ ఘటనలో ట్రాక్టర్ పై కూర్చున్న బడిగంటి సాయమ్మ అక్కడికక్కడే మృతి చెందింది ట్రాక్టర్ డ్రైవర్ యాదగౌడ్ కు స్వల్ప గాయాలయ్యాయి మృతురాలు సాయమ్మకు భర్త పెంటయ్య కుమారుడు ప్రభాకర్ ఉన్నారు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

## అమెరికాలో చొప్పదండి వారి బతుకమ్మ, దసరా వేడుకలు

**చొప్పదండిఅక్టోబర్19(నవభూమి):** చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు ప్రవాస భారతీయులు అమెరికా లోని బేకర్స్ ఫీల్డ్ నగరంలో బతుకమ్మ, దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు ఆడపడుచులు బతుకమ్మలను అందంగా అలంకరించి ఆటపాటలతో బెకర్స్ ఫీల్డ్ దేవాలయ కార్యదర్శి ఇప్పనపల్లి వేణుగోపాల్ ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో అర్జున్, సంగీత రెడ్డి పాల్గొన్నారు.





### దళితులపై దాడి చేసినవారిని

# వెంటనే అరెస్ట్ చేయాలి

- ◆ అట్రాసిటీ కేసు నమోదైనా నేటికీ అరెస్ట్ చేయలేదు
- ◆ ప్రజా నాయకుల నీడలో నిందితులు



**నర్సాపూర్ నవభూమి:** సిపిఎం డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి అక్కుల పెంటయ్య.కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో దళితులపై జరిగిన సంఘటన హేయమైన చర్య అని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు ఎమ్మార్పీఎస్, జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచారం కార్యదర్శి అక్కుల పెంటయ్య అన్నారు. శనివారం దాడికి గురైనా దళితులతో వారు కలిసి, విలేకర్లతో మాట్లాడుతూ ఒకవైపు అంతరిక్షంలోకి వెళ్తున్న సైన్స్ ఒకవైపు ఉంటే నేడు గ్రామాలలో అంటూ ముటు అంటూ దళితులపై నేటికీ దాడులు నిర్వహిస్తూ మానసికంగా శారీరకంగా హింసిస్తున్న సందర్భాలు అనేకం జరగడం సిగ్గుచేత్తన్నారు. కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో బతుకమ్మలు ఆడుతున్న సందర్భంలో కరెంట్ పాయిందని ఫోన్ టార్చ్ వేసుకొని పక్కనుండి వస్తున్న దళిత యూవకుడు రమేష్ నీ అమ్మాయి ఫోటో తీసావు అంటూ భూతుమాటలు తిడుతూ భౌతిక దాడి చేయడం సరైనదికాదని వరన్నారు. తన కొడుకుని ఎందుకు కొడుతున్నారు ఎందుకు తిడుతున్నారని అడగడానికి వచ్చిన రమేష్ తండ్రి పై కూడా భూతుమాటలు తిట్టడంతో అక్కడినుండి వారింటికి వెళ్లిపోయిన వెంటాడి వెంటాడి దళితుల ఇండ్లలోకి చొరబడి కొట్టడం ఏంటని ప్రశ్నించారు. చుట్టుప్రకళ ఉన్న తోటి దళితులు అడిగిస్తే అసభ్యకరమైన పదజాలంతో రాళ్లతో, కట్టెలతో ఐలి రాములు, నవీన్, కిరణ్, నరేష్, కష్పర్ల గోపాల్, ధర్జన మల్లమ్మ లు చిన్నలచికారీ శేఖయ్య, ధనయ్య, దేవయ్య, సౌందర్య, పాపవ్వ, రమేష్ పై పిడి గుద్దులు గుద్దుతూ, రాళ్లతో, కట్టెలతో దాడిచేసారన్నారు. విషయం తెలుసుకున్న పోలీస్ వారు వీడియోస్ తీస్తుంటే ట్యాబ్లు లాక్కొనే ప్రయత్నం చేయడం అంటే ఎంతగా కసితో దళితులపై దాడి చేసారో అర్థం అవుతుందాన్నారు. గ్రామంలో కులాలకు అతీతంగా ఓట్లు వేసి గెలిపించిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ ఇరువర్గాలకు నచ్చచెప్పి మాట్లాడాలిసిపోయి నిందితుల పక్షాన రాజకీయ నాయకులతో కలిపిస్తూ అండగా నిలబడటం దూర్మార్గమన్నారు. బాధితులను పరామర్శించాల్సిన ప్రజా ప్రతినిధి ఇలా చేయడం సిగ్గుచేట్టన్నారు. నిందితులపై 11వ తేదీన ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనా నేటివరకు ఎందుకు అరెస్టు చేయలేదో అధికారులు చెప్పాలని డిమాండ్ చేసారు.కావున వెంటనే కేసు నమోదైనా నిందితులను వెంటనే అరెస్ట్ చేసి రిమైండ్ కు పంపాలని డిమాండ్ చేసారు లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ప్రజా, దళిత సంఘాలతో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో దళిత జర్నలిస్టులు జైపాల్, ఎమ్మార్పీఎస్ సంజీవులు, దళితులు దుర్గయ్య, పాపయ్య, దేవయ్య, తదితరులు ఉన్నారు.



### యాదవసదర్ సమ్మేళనం వేడుకల నిర్వహణపై 24న

# షాద్‌నగర్‌లో సన్నాహక సమావేశం

- ◆ శ్రీ మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం
- ◆ షాద్‌నగర్ నియోజకవర్గంలోని 6 మండలాల యాదవ సంఘం నాయకులు హాజరుకావాలి



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** యాదవుల ప్రత్యేక ఉత్సవమైన "యాదవ సదర్ సమ్మేళనం" పండగ వేడుకలను ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు షాద్ నగర్ నియోజకవర్గ యాదవ సంఘం పెద్దలు, నాయకులు నిర్ణయించారు. ఈ మేరకు శనివారం యాదవ సంఘం పెద్దలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై.యాదయ్య యాదవ్, గున్న భీమయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ దారమోని బక్కన్న యాదవ్, జంగ నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి, సదర్ పండుగ నిర్వహణ గురించి చర్చించారు. ఈ సదర్ పండుగ వేడుకలు రాజకీయాలకతీతంగా, కులమతాలకతీతంగా అందరితో కలిసి ఘనంగా నిర్వహించి యాదవుల ఐక్యతను చాటాలని కోరారు. ఈ సందర్భంగా యాదవ సదర్ వేడుకల నిర్వహణ తేదీ మరియు ప్రణాళికపై చర్చించేందుకు ఈనెల 24 గురువారం రోజున షాద్ నగర్ పట్టణంలోని ఈడేన్ ప్లాజా ప్రక్కన గల శ్రీ మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు యాదవ సంఘం నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి షాద్ నగర్ మున్సిపాలిటీ తో పాటు నియోజకవర్గంలోని ఆరు మండలాల యాదవ సంఘం ముఖ్య నాయకులు, సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు దంగు శ్రీనివాస్ యాదవ్, రఘునాథ్, నడికూడ యాదగిరి యాదవ్, చక్కటి వెంకటేష్ యాదవ్, షాబాద్ మల్లేష్ యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, నక్క బాల్ రాజ్ యాదవ్, శ్రీశైలం యాదవ్, నర్సింలు యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ యాదవ్, అంబటి అంజి యాదవ్, లింగం యాదవ్, చిన్నయ్యగారి వెంకటేశ్ యాదవ్, నడికూడ అశోక్ యాదవ్, అనిల్ యాదవ్, యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీనాయకులు తాళ్ల సురేష్ గౌడ్‌ను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి,అక్టోబర్ 19,(నవభూమి ప్రతినిధి):**–కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల సురేష్ గౌడ్ ప్రమాదవశాత్తు బైక్ పై నుండి ప్రమాదానికి గురి అయిన విషయం తెలుసుకున్న,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ హైదరాబాద్ లోని బృంగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తాళ్ళ సురేష్ గౌడ్ ను పరామర్శించారు. ఉప్పల వెంకటేష్ తాలా సురేష్ గౌడ్ కు అధైర్య పడవద్దని,అన్ని రకాలుగా అండగా ఉంటానని చెప్పిహాస్పటల్ యాజమాన్యంలో మాట్లాడిమనో ధైర్యంనీ ఇవ్వడంజరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనుక సత్యనారాయణ,తాళ్ల వెంకటయ్య,దారమోని గణేష్, ఖాజా ,బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**కల్వకుర్తి(తలకొండపల్లి),అక్టోబర్ 19,నవభూమి న్యూస్** కల్వకుర్తి ప్రతినిధి):–కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కాలే ఎల్లమ్మఅనారోగ్యంతోమృతి చెందింది.గ్రామ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసిఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, 3,000(మూడువేల రూపాయలు)ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ తనయుడు రామస్వామి,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మల్లయ్య,మహేష్, భాస్కర్,గణేష్,మల్లేష్,అనిల్, ఆంజనేయులు, రాములు,యాదయ్య,గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి

**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** రాజాపూర్ మండలంలో తిర్మలపూర్ గ్రామ పంచాయతీలోని మల్లి ఆంజనేయులు (38) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ శంకర్, గుర్రంకాడి యాదగిరి, కావాలి రాజు, పోలేపల్లి నర్సింహులు, గుర్రం కాడి చెన్నయ్య, అనిల్, నర్సింహులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మామిడి సాగులో సస్య రక్షణ చర్యలు, మేలైన

# యాజమాన్య పద్ధతులు పాటించాలి



**మహబూబాబాద్ జిల్లా నవభూమి** శనివారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మరిపెడ, మహబూబాబాద్, నర్సింహులపేట తదితర మండలాలో సాగులో ఉన్న మామిడి తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో మామిడి సాగును 13,006 ఎకరాలలో సాగు చేస్తున్నారని, మామిడి తోటలు ప్రస్తుతం ఇగురు, కొమ్మ దశలో వున్నాయని, మామిడి తోటలు ప్రతి సంవత్సరం కాపు కాయడానికి జులై–ఆగస్టు మాసాలలో కొమ్మ కత్తిరింపులు చేయాలని, ముదురు తోటలైతే పునరుద్ధరణ చేయాలని రైతులకు సూచించారు.జూలై–ఆగస్టు మాసంలో దుక్కి దున్ని సిఫారసు చేసిన మోతాదులో సేంద్రియ, రసాయన ఎరువులు వేయాలని, పచ్చి రొట్ట ఎరువులు కూడా వేసి పూత సమయంలో కలియదున్నాలని మామిడి తోటలు త్వరలో మొగ్గ దశకు చేరుకొని పూతకు వచ్చే అవకాశం ఉంది కనుక లీటర్ నీటికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారి చేయాలని,మామిడి తోటలను ఆకుగూడు పురుగులు ఆశించి తోటను నష్టం చేస్తున్నాయని, నివారణకు లీటర్ నీటికీ రెండు మిల్లీ లీటర్ల క్లోరోపైరీఫాస్ ం ఒక మిల్లీ లీటర్ కరాటే కలిపి కాండం తో సహా చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు.చెట్టు చుట్టూ నేల మీద కూడా పిచికారి చేయాలని, పిచికారి చేసే ముందు కర్ర సహాయంతో గూళ్ళు అన్ని తీసివేసి పిచికారి చేయాలన్నారు.లేనిచో ఈ పురుగు వచ్చే మొగ్గలను, పూతను తినేస్తుందని అన్నారు.క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కొమ్మ కత్తిరింపులు, పునరుద్ధరణ, మల్చింగ్, సేంద్రియ పద్దతులు, బిందు సేద్యంతో నీటి సరఫరా, ఫర్టిగేషన్ ద్వారా ఎరువులు ఇవ్వడం, పచ్చి రొట్ట వాడకం, అధిక సాంద్రతలో మొక్కలు వేయటం, ఎత్తు మడుల పద్దతి పాటించడం, మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, కేసరి, అల్ఫాన్సో వంటి పండు రకాలు, పచ్చడి రకాలు, నూతన రకాలు సాగు చేయాలని రైతులను కోరారు.జిల్లా పౌరసంబంధాల అధికారి మహబూబాబాద్ వారిచే జారీచేయనైనది.

# బిజెపి సభ్యత్వ రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సమావేశం

- శంషాబాద్ ఎలైట్ హెూటల్‌లో సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర ఇంచార్జి సునీల్ బన్సల్



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హెూటల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, అర్బన్ రంగా రెడ్డి రంగారెడ్డి వికారాబాద్ అధ్యక్షులు మాధవ రెడ్డి అధ్యక్షత సమావేశం జరిగింది. ఈ సమావేశంకు చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వరరెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు శ్రుతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు జిల్లాల్లో బీజేపీ సభ్యత్వం అధిక సంఖ్యలో జరగాలి, ప్రతి బూత్ లో 100 సభ్యత్వం పైన జరగాలి,ప్రతి బూత్ లో సభ్యత్వం చేస్తానే పార్టీ బలోపేతం అవుతుంది అని,భవిష్యత్తు లో అన్ని బూత్ లో కమిటీ వేసుకోవచ్చని, ప్రతి మండలం 100 సభ్యత్వం చెస్తానే క్రియాశీలక సభ్యత్వం వస్తుందిఅని,భవిష్యత్తు లో బీజేపీలో క్రియాశీలంగా పని చేస్తానే జూనియర్, సినియర్ ఆయిన సభ్యత్వం చేస్తానే పదవులు వస్తాయని, మండలంలో సభ్యత్వం నమోదు చురుకుగా పని మండలాల్లో పనిచేసే కార్యకర్తలను గుర్తించి నేరుగా పదవులు వస్తాయి అని మూడు జిల్లాల్లో 4 లక్షల సభ్యత్వం చేయాలని, పనిచేసేవారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని ఇంత సీనియర్ అయినా పని చేయకుంటే పదవులు రావని సభ్యత కార్యక్రమాన్ని అందరు పాల్గొని విజయవంతం చేసి రాష్ట్రంలోనే ఉమ్మడి రా రంగరెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉండాలని సునీల్ పెన్సిల్ కోరినారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి తోక శ్రీనివాస్ రెడ్డి షాద్ నగర్ నియోజకవర్గం నుండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్తా బీజేపీ మండల అధ్యక్షులు బి కురుమయ్య మంగళ రమేష్ రఘురాం గౌడ్ మండల ప్రధాన కార్యదర్శిలు లింగారం రఘు గౌడ్ నరేందర్ రెడ్డి గొల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో చల్లా వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు

- గరుడ, హనుమ ప్రాకార గోపుర నిర్మాణానికి రూ. 1 లక్ష ఆర్థిక సహాయం

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** పట్టణంలోని జానంపేట వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, ఫరూఖ్ నగర్ మాజీ ఎంపిపి చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, స్వప్న దంపతులు తమ వంతు సహాయ సహకారాలు అందించారు. శనివారం టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సమక్షంలో ఆలయంలో నిర్మిస్తున్న గరుడ, హనుమ ప్రాకార గోపుర నిర్మాణాల కోసం లక్ష రూపాయాల చెక్ ను అందించారు. ఈ సంధర్బంగా చల్లా వెంకటేశ్వర్ రెడ్డి దంపతులకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, భూపాల్, మురలీమోహన్ అప్పి తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష



**కాటారం,అక్టోబర్ 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికీ భూపాలపల్లి జిల్లా మెజిస్ట్రేట్ జైలు శిక్ష, జరిమాన విధించారు.పూర్తి వివారాల్లోకి వెళ్తే కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన దబ్బేట చంద్రశేఖర్ (తండ్రి.మొండయ్య) కు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 4 రోజుల జైలు శిక్ష ,1000/- రూపాయల జరిమానా విధించారు.అలాగే గూడూర్ గ్రామానికి చెందిన పొట్ల సన్నీ (తండ్రి.జనార్ధన్) కు నాలుగు రోజుల జైలు శిక్ష ,వేయి రూపాయల జరిమానా విధించి పరకాల సబ్ జైలు పంపించడం జరిగింది.వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపరాదని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ వాహన దారులకు సూచించారు.మద్యం త్రాగి వాహనాలు నడిపినచో చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయండి: సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి



**వీపనగండ్ల అక్టోబర్ 20 నవభూమి** సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో గోపాల్ దిన్నె గ్రామంలో నేడు అక్టోబర్ 20వ తేదీన సిపిఎం మండల ఏడవ మహాసభలు నిర్వహించడం జరుగుతుంది,ఈ మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు తూముకుంట భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొంటారు.ఈ మహాసభలో మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ మహాసభలను సభ్యులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# మా కూతురిని ఆశీర్వదించండి

## వివాహ వేడుకకు ఎమ్మెల్యేకు ఆహ్వానం అందించిన తాండ్ర గోపాల్ రెడ్డి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తన కూతురు వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని కోరుతూ నందిగామ కు చెందిన తాండ్ర గోపాల్ రెడ్డి శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో నందిగామకు చెందిన విక్రమ్ శర్మ, సీనియర్ పాత్రికేయుడు యాదయ్య తదితరులున్నారు.



## షాద్‌నగర్ నియోజకవర్గంలో

# ప్రముఖ ఆలయాల అభివృద్ధి

- భక్తి మార్గంతో ముక్తి.. సేవా భావంతో శక్తి
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- భవానిమాత దేవాలయానికి ఎమ్మెల్యే రూ.5 లక్షల విరాళం
- గోమాత పూజలు చేసిన ఎమ్మెల్యే తదితర భక్తులు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్‌నగర్ నియోజకవర్గానికి చౌడమగుట్ట హనుమాన్, ఎలికట్ట భవాని మాత, రామలింగేశ్వర స్వామి దేవాలయాలు ఎంతో మహిమాన్వితమైన గొప్ప ఆలయాలని వీటి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. స్థానిక చౌడమ్మ గుట్ట దేవాలయంలో శనివారం ఆలయ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర కౌన్సిలర్లు నగర ప్రముఖులు వ్యాపారస్తులు తదితర భక్తులు పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టారు. చౌడమ్మ గుట్ట హనుమాన్ దేవాలయానికి ప్రభుత్వం తరఫున 50 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని, దీనికోసం పట్టణ వ్యాపారవేత్త ఆకుల వెంకటేశం, అరుణ దంపతుల కుమారుడు కీర్తిశేషులు ఆకుల రాఘవేందర్ జ్ఞాపకార్థం 10 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలం గౌడ్ కు అందజేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. భక్తి మార్గం ముక్తిని ప్రసాదించడమే కాదు.. మనిషిలో సేవాభావాన్ని పెంచుతుంది.. సేవా భావమే మనలో శక్తిని పెంచి విజయవంతంగా ముందుకు నడిపిస్తుందనీ.. అందుకే అందరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలన్నారు. ఆ దైవాన్ని నమ్ముకుని మన పనిని మనం చిత్తశుద్ధిగా చేసుకోవాలి. అప్పుడే అనుకున్న విజయాన్ని అందుకోగలుగుతాం.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ పరిధిలో అత్యధిక శాతం భక్తులు మహిమాన్విత ఆలయాలుగా చౌడమ్మ గుట్ట, ఎలికట్ట భవాని మాత ఆలయాలకు అభివృద్ధి నిమిత్తం ఒక్కో ఆలయానికి ఐదు లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని వెల్లడించారు. ఆలయ పాలకవర్గం దేవుడి నుంచి డబ్బులు ఆశించకుండా అంకిత భావంతో సేవలు అందించాలన్నారు. ఆలయ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న పులిమామిడి శ్రీశైలం గౌడ్, వెంకటేశం, యంసాని శ్రీనివాస్ తదితర కుటుంబాలకు ఆ దేవుడు మంచి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఆలయ పరిధిలో పల్లకి సేవ తదితర కార్యక్రమాలు ఎంతో ఆసక్తికరంగా సాగుతున్నాయని పాలకవర్గం, అర్చకులు అద్భుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న, ఆలయాన్ని సందర్శిస్తున్న ప్రతి ఒక్కరి పైన ఆంజనేయస్వామి దీవెనలు ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు.దేవుడిచ్చిన శక్తి మంచికి ధారపోద్దాం అన్ని జన్మల్లో మానవ జన్మ ఎంతో గొప్పని దేవుడు సర్వంతర్యామి అని ఆయన ఆజ్ఞ లేకుండా ఎవరు ఏం చేయలేరని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గంలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే శంకర్ ఆధ్యాత్మిక ధోరణితో మాట్లాడారు. ఈ సృష్టిలో పదవులు రాజకీయాలు శాశ్వతం కాదని భగవంతుడు ఇచ్చిన శక్తిని తిరిగి మానవుల క్షేమం కోసం ఆ శక్తిని ధారపోయడమే మానవ జన్మ సార్ధకమని అన్నారు. ఈ సృష్టిలో భగవంతుని నమ్మేవారు ఉన్నారు నమ్మనివారు కూడా ఉన్నారని అయితే నమ్మని మూరు?ల గురించి మాట్లాడుకోవడం వ్యర్థమని, అలాగే దుర్మార్గాల వైపు నడిచే దుష్టులకు ఆ దేవుడు మంచి జ్ఞానం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకుడు పులిమామిడి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధి కోసం ఎప్పుడూ ఎవరిని చేయించాచి విరాళాలు అడగలేదని ఆ దేవుడే భక్తుల మదిలో భక్తిని పుట్టించి ఆయనే ఆలయ అభివృద్ధికి దోహదపడుతున్నారని శ్రీశైలం అన్నారు. భక్తులు సొంతంగా వచ్చి ఇక్కడ విరాళాలు సమర్పించడం జరుగుతుందని ఆ స్వామి స్వయంగా భక్తుల మదిలో తన కావలసిన కార్యక్రమాలు చేసుకుంటారని ఆధ్యాత్మిక ధోరణితో మాట్లాడారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే శంకర్ గోవును పూజించారు. మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు భార్గవ్ కుమార్ రెడ్డి, ఎలికట్ట శ్రీశైలం, తుపాకుల శేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరు బస్వం, పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, రఘుమా రెడ్డి, కౌన్సిలర్లు విశాల విశ్వం, కృష్ణవేణి, లతా శ్రీశైలం, వర్ష, ఆలయ భక్తులు ఎంసాని శ్రీనివాస్, ఏంసాని నరసింహులు, రాయికల్ శీను, గడ్డమీది రమేష్, పెద్ది రామ్మోహన్, బాల రాజేష్, ప్రవీణ్ యాదవ్, బండి మాణిక్యం లింగారెడ్డిగూడెం అశోక్, యాదగిరి, లక్ష్మయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా

# ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**కల్వకుర్తి,(ఊర్కొండ),అక్టోబర్ 19,(నవభూమి ప్రతినిధి):-** నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో కంఠం చంద్రయ్య అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయాన్ని ఊర్కొండ బిజెపి మండల యువకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటే అసోసియేషన్ చైర్మన్, ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మృతుడు కంఠం చంద్రయ్య ఆత్మకు శాంతి కలగాలని సంతాపం తెలిపి,తక్షణ ఆర్థిక సహాయం రూ"5000 రూపాయలు మండల బిజెపి నాయకుల ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, సందీప్ కుమార్,లక్ష్మణ్ కుమార్ గౌడ్,కొమ్ము శ్రీను, బండి మల్లేష్,రాచకొండ గోపి, ఆంజనేయులు,కిట్టు మరియు మృతుడి కుటుంబ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.



# రూ.40 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ చౌరస్తా నుంచి రాయికల్ వై జంక్షన్ వరకు 4.8 కిలోమీటర్స్ 40 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులు ఫైనల్ కోటింగ్ వేస్తున్న సందర్భంగా కాంట్రాక్టర్ తో కలిసి పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో ముమ్మరంగా కొనసాగుతున్న రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు శనివారం సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు త్వరగా తిన పనులు పూర్తి చేస్తున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో చొరవతో రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయిస్తున్నందుకు వారికి కూడా కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య, తిరుపతి రెడ్డి, బాలరాజ్ గౌడ్, బసవనప్ప, ఆదివాసి గిరిజన నాయకుడు శీను నాయక్, తుపాకుల శేఖర్, ఖదీర్, లింగారెడ్డి గూడా అశోక్, ఆగిరి శేఖర్, విజయ్ కుమార్ రెడ్డి, గంగ, అర్జున్ లక్ష్మణ్, దిలీప్ కుమార్,శ్రీను,రాజు, గంగ ముని సత్తయ్య, అనిల్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ బన్సల్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన షాద్‌నగర్ బీజేపీ నాయకులు

### శంషాబాద్‌లో జరిగిన సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణా లో జరుగుతున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు శంషాబాద్ లో జరిగిన రంగారెడ్డి జిల్లా మరియు వికారాబాద్ జిల్లాల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. వారితో పాటు బీజేపీ నాయకులు వెంకటేష్ గుప్త, మనోహర్ రెడ్డి,రఘురామ్ గౌడ్,నరేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రతీ బూత్ లో 200 లకు పైగా బీజేపీ మెంబర్షిప్ లు చేయాలనీ, క్రియాశీలక సభ్యులు కావాలని సునీల్ బన్సల్ గారు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలను నమ్మించి మోసం చేసిన రేవంత్ సర్కార్: కడ్తాల్ బీఆర్ఎస్ పార్టీ



**కల్వకుర్తి(కడ్తాల్)అక్టోబర్ 19,(నవభూమి ప్రతినిధి):** –రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలను నమ్మించి నట్టేట ముంచిందని కడ్తాల్ బీఆర్ఎస్ మండల పార్టీ ఆరోపించింది. కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్,మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నాయకులు రేవంత్ సర్కార్ పై విరుచుకుపడ్డారు. ఎలక్షన్ల ముందు అధికారంలోకి రావడంకోసం అమలుకానీ హామీలను ప్రకటించి,తెలంగాణ ప్రజలను మోసం చేయాలని ఉద్దేశంతోనే మోసపూరిత రాజకీయాలకు తెరలేపి రేవంత్ అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతుల నడ్డి విరిచే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం గడుస్తున్న రైతుబంధు వేయకుండా ఆ పథకానికి మంగళం పాడే కార్యక్రమం చేస్తుందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ ఒక్క హామీని కూడా సరిగా నెరవేర్చలేదని అన్నారు. అనుభవంలేనిగుంపు మేస్త్రి కి అధికారం ఇస్తే తెలంగాణ ప్రజలను ఆగమాగం చేస్తున్నారని మండిపడ్డారు. హామీలు అమలు చేయని రేవంత్ సర్కార్ పై త్వరలోనే భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,రైతు కోఆర్డినేటర్ వీరయ్య,డైరెక్టర్లు సేవ్య నాయక్,వెంకటేష్,మాజీ ఎంపీటీసీలు ప్రియా రమేష్,మంజుల చంద్రమౌళి,మాజీ సర్పంచులు లోకేష్ నాయక్,హరిచంద్ నాయక్, నరసింహ గౌడ్,సులోచన సాయిలు,రైతు సమితి సభ్యులు నరసింహ,బాలకృష్ణ,గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ,పాండు, యాదయ్య,మహేష్, నాయకులుగంపశీను, పంతు,లింగం రమేష్,మహేష్,పొట్టి శీను,పవన్, గోపాల్,లక్ష్మయ్య,నరేష్,యాదయ్య,శ్రీను,రాజు, కృష్ణ,లక్ష్మయ్య,నరసింహ,వినోద్,సాబీర్, మహేష్,శ్రీకాంత్,అంజి,ప్రేమ్,శ్రీను,ప్రశాంత్, భీమ్లాల్ గణేష్ పాండు చందర్ మహేష్ వెంకటేష్,సూర్య భాస్కర్,సాయిదేవుల,జిడిఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్,శ్రీకాంత్,గోపాల్ కృష్ణ,మల్లేష్,రాజు,సైదులు,జగన్,సాయిలు, కుమార్,శంకర్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధికి భరోసా

**మన్ననూరు, నవభూమి ప్రతినిధి :** ప్రస్తుత ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా నిరుద్యోగ యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ)గా ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలోని మన్ననూరు, కల్వకుర్తి, వనపర్తి, మహ బూబ్‌నగర్ ఐటీఐ కళాశాలలను అప్‌గ్రేడ్ చేసి ఏటీసీ కోర్సులను ప్రవేశ పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తోంది. యువతకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి కల్పించేలా జాబ్ గ్యారెంటీ కోర్సులను ప్రవేశపెడ్తోంది. ఇందుకోసం ప్రణాళికను సిద్ధం చేసిన ప్రభుత్వం తొందరలోనే ఆయా కోర్సులను ప్రారంభించాలని నిర్ణయిం చింది. అందులో భాగంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని మెట్టుగడ్డలో ఉన్న ఐటీఐ కళాశా లను అప్‌గ్రేడ్ చేసి, అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కోసం నూతన భవన నిర్మాణానికి ఈనెల 23న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేయనున్నారు. తొలి విడతలో యువతులకు శిక్షణ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా తొలి విడతలో 172 మంది యువతులకు శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నారు. డిసెంబర్ లేదా జనవరి లో శిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయి. నూతన భవన నిర్మాణం పూర్తయ్యేవరకు ప్రస్తు తం ఉన్న ఐటీఐ కళాశాలలోనే శిక్షణ కొనసాగ నుంది. నూతన భవన నిర్మాణం పూర్తయిన తర్వాత కళాశాలను అందులోకి మార్చనున్నారు. మొదటి విడతలో యువతులకు, రెండో విడతలో బాలురకు శిక్షణ ఇవ్వనున్నారు. అందుకోసం టాటా కన్సెల్టెన్సీ సర్వీసెస్‌తో టైఅప్ చేసుకున్నారు. విద్యార్థులకు శిక్షణ అనంతరం టాటా కన్సెల్టెన్సీ లోనే ఉద్యోగాలు ఇచ్చేలా జాబ్ గ్యారెంటీ కోర్సుల ను డిజైన్ చేశారు. అందులో మ్యాన్‌ఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యాన్య ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిషియన్ యూసింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మ్యాచింగ్ టెక్నీషి యన్, మెకానికల్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి మూడు కోర్సుల కాల వ్యవధి ఏడాది కాగా, మిగతా మూడు కోర్సులలో రెండేళ్ల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. రూ.76 కోట్లు మంజూరు అడ్వాన్స్ సెంటర్, ఎక్విప్‌మెంట్స్ కోసం ప్రభు త్వం నుంచి రూ.76 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో మెట్టుగడ్డలో అత్యాధునిక హంగులతో భవనాన్ని నిర్మించనున్నారు.



విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఆధునిక సాంకేతిక పద్ధతిలో రూపొం దించిన పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. శిక్షణ ఇచ్చేందుకు ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించుకునే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించారు. భవన నిర్మాణాన్ని మొదలుపెట్టి ఆరు నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. అప్పటివరకు ప్రస్తు తం ఉన్న కళాశాల భవనంలో శిక్షణ తరగతు లను ప్రారంభించనున్నారు. స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ ఇదిలా ఉండగా మెట్టుగడ్డలోనే స్కిల్‌డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు స్థలాన్ని సేకరించి అందులో పదవ తరగతి ఫెయిల్ అయిన వారి నుంచి ఉన్నత చదువులు చదివిన వారికి సైతం నైపుణ్య శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. మంత్రితో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు కూ శంకుస్థాపన చేయించనున్నారు. కంప్యూటర్ కోర్సుల్లోనూ శిక్షణ ఇవ్వనున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవకాశమున్న అన్ని రకాల శిక్షణ ఇప్పించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే నిధులతో స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కేంద్రం ద్వారా వచ్చే పదేళ్ళలో 20 వేల మందికి శిక్షణ వచ్చి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించనున్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా పాలమూరు పాలమూరును ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. యు వతకు ఉద్యోగ అవ కాశాలు కల్పించేం దుకు అందుబాటు లో ఉన్న అన్ని వన రులను ఉపయోగిం చుకుంటాం. పాలమూరు పట్టణంలోని ఐటీఐ ని అప్‌గ్రేడ్ చేసి ఆరు జాబ్‌గ్యారెంటీ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం. శిక్షణ అనం తరం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లోనే అందరికీ ఉద్యోగాలు వచ్చేలా కోర్సులను డిజైన్ చేస్తున్నాం. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నాం. రెండు, మూడు నెలల్లో శిక్షణా తరగతులను ప్రారంభిస్తాం.

# క్రీడల్లో ఉన్నతంగా రాణించాలి

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ఖో ఖో క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ

## సొంత నిధులతో విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ షాద్ నగర్ జోన్ లోని విద్యార్థిని విద్యార్థులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఈ నెల 20న జిల్లాస్థాయిలో %ఓజూప్ట్రం% తుక్కుగూడలో నిర్వహించే అండర్ 14, 17 విభాగాల్లో ఖో ఖో ఆడనున్న క్రీడాకారులకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ట్రాన్స్పోర్ట్ సౌకర్యాన్ని సహితం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ... క్రీడల్లో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి షాద్ నగర్ కు, చదువుతున్న పాఠశాలలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, ఉన్నతంగా రాణిస్తే భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే సొంత నిధులతో ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించడం పట్ల ఉపాధ్యాయ బృందం వర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, ఫరూఖ్ నగర్ మండల ఎంఈఓ మనోహర్, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం పద్మశ్రీ శైలజ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, పిడి బాలయ్య తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,అక్టోబర్ 19,(నవభూమిన్యూస్ కల్వకుర్తి ప్రతినిధి:–**కల్వకుర్తి పట్టణంలో ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.కళాశాలలో జరగుతున్న విద్యా విధానం,మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల హాజరు పుస్తకాలను,క్లాస్ రూములు,వంటశాల, బాత్రూములు,హాస్టల్ గదులు, పరిశీలించారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మించడంలో కళాశాలలు కీలకపాత్ర పోషిస్తావని గమనించి కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు చెప్పడం జరిగింది.కళాశాల మరింత అభివృద్ధి చెందేందుకు విద్యార్థులకు మరింత మంచి భవిష్యత్ సృష్టించేందుకు నా పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.తదుపరి వారితో సమీక్ష నిర్వహించి ఏ ఒక్కరూ నిర్లక్ష్యంగా వ్యవహరించరాదనిఆదేశించారు. ఎమ్మెల్యే వెంట కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,నాయకులు హర్షి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటకు తెగులు: ఆందోళనలో రైతులు అధికారుల వైపు ఎదురుచూపు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 19 ( నవభూమి):** భీమారం మండల కేంద్రంలో పలు గ్రామాల్లో వరి పంటకు తెగులు సోకడంతో రైతులు దిగులు చెందుతున్నారు. వ్యవసాయ అధికారులు త్వరగా పరిష్కారం చూపాలని రైతులు ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో వరి పంట చివరి దశలో వరి పైరుకు తాటాకు తెగులు సోకడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తెగులు కు నివారణ మందు తెలియకపోవడంతో ఏదో మందు పిచికారి చేసిన ప్రయోజనం లేకపోవడం వాతావరణంలో ఉష్ణోగ్రతల మార్పులు కలగడంతో ఈ తెగుళ్ల బారిన పడుతున్నట్లు రైతులు భావిస్తున్నారు. పైర్లు చిరు పొట్ట దశలో ఉన్నదని పలు గ్రామాల్లో దీని ఉధృతి ఎక్కువగా ఉండడం పంట చివరి దశలో ఈ తెగుళ్లు సోకటంతో దిగుబడిపై ప్రభావం పడి రైతులకు నష్టం కలిగే అవకాశం ఉంటుందన్నారు. వ్యవసాయ అధికారుల వెంటనే స్పందించి తగు సూచనలు తెలియజేయగలరని రైతులు ఎదురుచూస్తున్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసిన అధికారులు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 19 ( నవభూమి):** భీమారం మండల కేంద్రం లో గొల్ల వాగు ప్రాజెక్టుకు సమీపంలో గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా జెసిబి మరియు మూడు టాక్టర్లతో మట్టిని తరలిస్తున్న విషయం తెలుసుకున్న అధికారులు అక్రమంగా మట్టి తవ్వకాల వలన అందాదాగా పదిహేను వేల రూపాయల నష్టం కలిగి ఉంటుందని తెలిపారు. ఆ వెంటనే ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ తువ్వ కుమార్ వాహనాలను సీజ్ చేసి భీమారం పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు భీమారం ఎస్సై రాములు కేసు నమోదు చేసి ఎంక్వయిరీ చేస్తున్నట్లు తెలిపారు.

# నర్సరీలను పరిశీలించిన ఎంపీఓ శ్రీపతి బాపూరావు

**మంచిర్యాల అక్టోబర్ 19 ( నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలోని మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు ముదిగుంట, కాన్కూర్ మరియు మిట్టపల్లి గ్రామ పంచాయతీల నర్సరీలను ఆకస్మికంగా సందర్శించి నర్సరీలను త్వరితగతిన బ్యాగు ఫిల్లింగ్ చేయించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులను మరియు ఉపాధిహామీ సిబ్బందికి తెలియజేశారు. వంద శాతం జర్మినేషన్ వచ్చేలా తగు జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.





# మహిళల పురోగతి, నైపుణ్యాల పెంపునకు హెచ్‌బీఏ అంకితం!



**హైదరాబాద్:నవభూమి ప్రతినిధి :**మహిళల అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ పరిశ్రమలో వృద్ధిని పెంపొందించడానికి హెల్త్‌కేర్ బిజినెస్ వుమెన్స్ అసోసియేషన్ తన కార్యక్రమాలను మరింతగా విస్తరించింది.తాజాగా నోవార్టిస్ కార్పొరేట్ సెంటర్‌లో 'ది హెల్త్‌కేర్ షీ–ఈ–ఓ: విమెన్ ఎట్ ది హెల్మ్' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. నోవార్టిస్, ఎలిలిల్లీ, జెడ్ఎస్ అసోసియేట్స్, సనోఫీ, సైనియోస్ హెల్త్, ఎంఎస్, ఫైజర్ నుంచి కీలకమైన నాయకులతో రౌండ్‌టేబుల్ చర్చను నిర్వహించింది. ఆరోగ్య సంరక్షణ రంగంలో మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం, పని ప్రదేశంలో మహిళలకు ప్రాతినిధ్యం, సమాన వేతనం ప్రధాన అంశాలు చర్చ జరిగింది. ఈ సందర్భంగా, హెచ్‌బీఏ సీఈఓ, మేరీ స్టట్స్ మాట్లాడుతూ, "దాదాపు 50 సంవత్సరాలుగా ఆరోగ్య సంరక్షణ వ్యాపారంలో మహిళల పురోగతి, ప్రభావాన్ని మరింత పెంచడానికి హెచ్‌బీఏ అంకితమై ఉంది. మహిళలు తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన నైపుణ్యాలు, శిక్షణ, మద్దతుకు మా వంతు సాయం చేస్తున్నాం" అని అన్నారు.హెబీఏ ఇండియా ఛైర్ డాక్టర్ దీపా దేశాయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ "మొదటి ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్‌ను నిర్వహించడం ఒక మైలురాయి. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీనికి నాయకత్వం వహించడానికి మహిళలను శక్తిమంతం చేసే ప్లాట్‌ఫాంను అందించడానికి గర్విస్తున్నాం. పరిశ్రమను మార్చడానికి అవసరమైన వనరులతో మహిళలను సన్నద్ధం చేయడం మా లక్ష్యం" అని చెప్పుకొచ్చారు. "నోవార్టిస్‌లో మహిళల అభ్యున్నతి కోసం నిబద్ధతతో పనిచేస్తున్నాం. వైవిధ్యం, సమానత్వం, భాగస్వామ్యంలో స్థిరమైన మార్పు తీసుకురావడానికి మా వంతు ప్రోత్సాహం అందిస్తున్నాం" అని నోవార్టిస్ ఇండియా కంట్రీ పీపుల్ ఆర్గనైజేషన్ హెడ్ అంజలీ రావు చెప్పారు.

# అభివృద్ధిలో కంపెనీ సెక్రటరీలు కీలకం




**అమీర్‌పేట, నవభూమి ప్రతినిధి :**తెలివితేటలు, నైపుణ్యంతో ప్రగతిని పరుగులెత్తించడం, సామాజిక బాధ్యతలు నిర్వర్తించడంలో కంపెనీ సెక్రటరీల బాధ్యతలు కీలకమని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.కంపెనీల పురోగభివృద్ధి, మేనేజ్‌మెంట్ రంగాల్లో ముఖ్య భూమిక పోషిస్తున్నారని కొనియాడారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ) 16వ ప్రాంతీయ సదస్సును అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో శుక్రవారం ప్రారంభించారు. 'ఇండెల్జెన్స్ ఆఫ్ ఇంటలిజెన్స్' అంశంతో ప్రారంభించిన సదస్సులో గవర్నర్ ప్రసంగించారు. కంపెనీల మధ్యవర్తిత్వం, దివాలా, వాల్యుయేషన్, ఫోరెన్సిక్ ఆడిట్, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి అంశాల్లో కంపెనీల సెక్రటరీలు అందిస్తున్న సేవలు అమోఘమన్నారు. మారిటైమ్‌లా, క్యాపిటల్ మార్కెట్ వంటి రంగాల్లో ఐసీఎస్ఐ కంపెనీ సెక్రటరీలను తయారు చేస్తుండటం అభినందించాల్సిన విషయమన్నారు. కంపెనీ సెక్రటరీల కోర్సులు అభ్యసించే ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులకు ఫీజుల్లో మినహాయింపు ఇవ్వడం సంతోషించదగిన విషయమని ఐసీఎస్ఐ ప్రతినిధులను ప్రశంసించారు. కంపెనీ సెక్రటరీ 2023 పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరచి హైదరాబాద్ చాప్టర్ టాపర్‌గా నిలిచిన కృష్ణ అగర్వాల్‌కు ప్రశంసాపత్రం అందజేశారు.2047 నాటికి 2 లక్షల మంది అవసరం: ఐసీఎస్ఐ జాతీయ అధ్యక్షుడు బి.నరసింహన్ మాట్లాడుతూ.. 2047 నాటికి 30 ట్రిలియన్లుగా జీడీపీ వృద్ధి చెందినప్పుడు దేశానికి 2 లక్షల మంది కంపెనీ సెక్రటరీలు అవసరమవుతారన్నారు.